ప్రజా సమస్యలను పరిష్కరిస్తా

బాధితులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే విజయుడు

- అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు

అలంపూర్ చౌరస్తా, జనవరి 18 : నియోజకవర్గంలో నిరంతరం పర్యటిస్తూ ప్రజల సమస్యలను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే విజ యుడు పేర్కొన్నారు. నియోజకవర్గంలో పలు గ్రామాల బాధితులకు సీఎంఆర్ ఎఫ్ చెక్కులు మంజూరు కాగా శనివారం వాటిని ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తానన్నారు.అనంతరం అయిజ మండలంలోని కొత్తపల్లి చెందిన హరిజనప్రసా డుకు సీఎంఆర్ఎఫ్ కింద రూ11,500, అయిజ మండల కేంద్రానికి చెందిన సునీతకి రూ.36వేలు, మానవపాడు మండలం కలుకుంట్లకు చెందిన నూర్ బాషాకి రూ.15,500 విలువ గల చెక్కులు మంజూరు కాగా ఎమ్మెల్యే పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గ యువజన నాయకుడు కిశోర్, సింగిల్ విండో అధ్య క్షుడు గజేందర్ డ్డి, మత్స్యశాఖ జిల్లా అధ్య క్షుడు గోపాల్, శ్రీనివా రెడ్డి, సుధాకర్, ఆత్మ లింగా డ్డి, రమేశ్, తిరుపాల్, సూర్య, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేస్తాం

- ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

ఆత్మకూరు, జనవరి 18: ఆత్మ కూరు పట్ట ణంలో మరో 15 రోజుల్లో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తెలిపారు. శనివారం ఆత్మ కూరు సర్కారు దవా ఖానాను సందర్శించిన ఆయన విలేకరులతో మాట్లాడారు. పట్ట ణంలో డయాలసిస్ కేంద్రం, మెటర్నిటీ దవా ఖాన, నూతనంగా 50 పడకల దవా ఖాన భవన నిర్మాణానికి ప్రభుత్వం నుంచి నిధులు మంజూరైనట్లు చెప్పారు. ఈనెల 21న వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ముఖ్యఅతిథిగా హాజరై వీటి నిర్మా ణాలకు శంఖుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ఈ బేరకు పట్ట ణంలోని పీజేపీ క్యాంప్‌లోని 5 ఎకరాల ప్రభుత్వ స్థలంలో ఏర్పాటు చేసేందుకు ఇప్పటికే ప్రతిపాదనలు చేసినట్లు, ప్రభుత్వం నుంచి సహితం మంజూరీ ఆదేశాలు వచ్చినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి శ్రీనివాసులు, మున్సిపల్ చైర్‌పర్సన్ గాయిత్రియాదవ్, నాయకులు కేశం నాగరాజ్‌గౌడ్, మొగిళి గంగా ధర్ గౌడ్, పర మేష్, రహమతుల్లా, శ్రీనివాసులు, తుల సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి చెస్ విజేతకు సన్మానం

రవీశ్‌చంద్రను అభినందిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వనపర్తి టౌన్, జనవరి 18: తెలంగాణ ఓపెన్ చెస్ చాంపియన్‌షిప్ విజేతను శనివారం మున్సిపల్ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ అధికార ప్రతినిది వాకిటి శ్రీధర్ సన్మానించారు. జిల్లా కేంద్రంలో అండర్-11 చెస్ పోటీల్లో పాల్గొని రాష్ట్రస్థాయి ప్రథమ బహుమతి జిల్లా కేంద్రానికి చెందిన రవి శ్చంద్ర గెలుపొందాడు. అభినందించిన వారిలో కౌన్సిలర్ భార్గవి ప్రేమ్‌నాథ్, విశ్వ మోహనాచారి, సత్యనారాయణచారి, శ్రీనివాసులు, సత్యనారాయణగౌడ్, ముద్దుసార్ తదితరులు ఉన్నారు.

వైద్య శిబిరం విజయవంతం

పొల్కెపహాడ్‌లో ఎన్ఎస్ఎస్ వైద్య శిబిరంలో పాల్గొన్న ఫార్మసీ విద్యార్థినులు

గోపాల్ పేట, జనవరి 18 : మండలంలోని పొల్కెప హాడ్ గ్రామంలో శనివారం హైదరాబాద్ బర్కత్ పుర రాజా బహుదూర్ వెంకట్రామిరెడ్డి కళాశాలకు చెందిన బీ ఫార్మసీ విద్యార్థినులతో ఎన్ఎ స్ఎస్ క్యాంప్‌లో భాగంగా మెగా వైద్య శిబిరాన్ని నిర్వ హించారు. ప్రొఫెసర్ డాక్టర్ ఎం.పీ కుసుమ గోపాల్‌పేట పీహెచ్‌సీ వైద్యులు సరస్వతి, అంజలి ఆధ్వర్యంలో 31మంది ఫార్మసీ విద్యార్థినులు రెండు రోజులుగా గ్రామంలో ఇంటింటి సర్వే చేసి 300మందికి వైద్య పరీక్షలు చేశారు. వీరిలో కొంద మందికి షుగర్, బీపీ ఉన్నట్లు గుర్తించారు. అదేవిధంగా ఆడపిల్లల చదువు, మద్యపా నం వల్ల కలిగే అనర్థాల గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. వీరిని గ్రామస్తులు అభినందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సత్యశీలా డ్డి పాల్గొన్నారు.

అపార్ నమోదు ప్రక్రియ పరిశీలన

ఎర్రవల్లి చౌరస్తా, జనవరి 18 : విద్యార్థుల అపార్‌నమోదు ప్రక్రియను శనివారం జిల్లా ఏపీవో శ్రీనివాసులు పరిశీలించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో అపార్‌ఐడీ (ఆటో మేటెడ్ పర్మి నెంట్ అకాడమిక్ అకౌంట్ రిజిస్ట్రేషన్) జనరేట్ చేయని వివిధ ప్రైవేట్ పాఠశాలను ఏపీవో తనిఖీ చేసి అపార్ ఐడీ నమోదు చేయించి అవగాహన కల్పించారన్నారు. కార్యక్రమంలో సాయుధ చైతన్య పాఠశాల హెచ్ఎం షాషావలి, ఎంఐఎస్ కోఆర్డినేటర్ ఖాజ, ఉపా ధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

LIC
We are Hiring
ప్రభుత్వరంగ సంస్థ అయిన LIC సంస్థలో
LIC సంస నుండి
కెరియర్ ఏజెంట్ల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాము
అర్హత: 10th పాస్
స్టైపెండ్: నెలకు 7,000+ ఆకర్షణీయమైన కమీషన్
సదుపాయాలు: మెడికైమ్, గ్రాట్యుటీ, గ్రూప్ ఇన్సూరెన్స్ & ఇతర సదుపాయాలు
వయస్సు: 21 సం. లు నిండి ఉండాలి.
Cell: 7337069988, 9440238948

రియల్ ఎస్టేట్
★ ప్రజా రియల్ ఎస్టేట్ కల్వకుర్తి టౌన్‌లో ప్లాట్లు మరియు ఇండ్లు అమ్మదలచిన వారు, కొనదలచిన వారు సంప్రదించండి.
సెల్: 9059211546.
NT-MBNR

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

లబ్ధిదారుల ఎంపిక పకడ్బందీగా చేపట్టాలి

- జోగుళాంబ గద్వాల కలెక్టర్ సంతోష్
- రైతు భరోసా, రేషన్ కార్డుల ఎంపికపై క్షేత్రస్థాయి పర్యటన

అయిజ, జనవరి 18 : ప్రభుత్వం అమలు చేయనున్న సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పకడ్బం దీగా చేపట్టాలని కలెక్టర్ సంతోష్ అధికారులను ఆదేశించారు. శనివారం అయిజ పట్ట ణంలోని తాసీల్దార్ కార్యాల యాన్ని కలెక్టర్ తనిఖీ చేసి రైతు భరోసా, రేషన్ కార్డుల జారీ తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియకు తీసుకుంటున్న చర్యల గురించి అధికారులతో ఆరా తీశారు. సర్వేలో ఏయే అంశాలను పరిగణలోకి తీసుకుంటున్నారు, సేకరించిన అంశాలను రిజిస్టర్లలో క్రమ పద్ధతిలో నమోదు చేస్తున్నారా లేదా అని తనిఖీ చేసిన కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతి మండలంలోని పంచాయతీల పరిధిలో క్షేత్రస్థాయి పరిశీలన వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరిస్తూ సమగ్ర వివరాలను సేకరించాలని, ఆధార్ కార్డు, ప్రజాపాలన దరఖాస్తులు, సామాజిక సర్వే వివరాలతో క్షేత్రస్థాయి పరిశీలన వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. రైతు భరోసా పథకానికి సంబంధించి నాలా కన్వర్షన్, భూసేకరణ, లే అవుట్, వ్యవసా యానికి యోగ్యంగా లేని భూములను సర్వే నెంబర్ల వారీగా పరిశీలించాలని, భూభారతి (ధరణి) పోర్టల్, గూగుల్ మ్యాప్‌ల ఆధారంగా వాస్తవ వివరాలను నిర్ధారణ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. సేకరించిన వివరాలను తప్పులు లేకుండా క్రమ పద్ధతిలో రిజిస్టర్లలో నమోదు చేసు కోవాలని, తద్వారా డేటా ఎంట్రీ స మయంలో పొరపాట్లకు అవకాశం ఉండదన్నారు. అనంతరం అయిజ పట్టణంలోని సాగు చేయని 913, 930, 518 సర్వే నెంబర్ల భూములను కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. కార్యక్రమంలో తాసీల్దార్ జ్యోతి, ఎంపీడీవో వెంకట య్య, ఏవో జనార్దన్, డీపీవో శ్యాంసుందర్, పౌర సరఫరాల శాఖ అధికారి స్వామి కుమార్, ఆర్ఐ మద్దిలేటి, ఏఈవోలు పాల్గొన్నారు.

అయిజ : వ్యవసాయేతర భూములను పరిశీలిస్తున్న కలెక్టర్ సంతోష్

దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలి

అయిజ రూరల్, జనవరి 18 : ప్రభుత్వం ప్రవేశపెట్టిన రేషన్‌కార్డుల దర ఖాస్తుల పరిశీలన ప్రకియను క్షుణ్ణంగా పరి శీలించాలని కలెక్టర్ సంతోష్ అధికారులను ఆదేశించారు. శనివారం మండలంలోని కిష్టాపురంలో జరుగుతున్న రేషన్‌కార్డుల దరఖాస్తుల పరిశీలనను పరి శీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రధానంగా రేషన్‌కార్డుకు ఎవరైతే దర ఖాస్తు చేసుకున్నారో వారి పూర్తి వివరాలను సమగ్రంగా తెలుసుకోవాలని సూచించారు. మండలంలో అన్ని గ్రామాల్లో దర ఖాస్తుల పరిశీలనను వేగవంతం చేసి ఎలాంటి తప్పుల్లే కుండా సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఆయనవెంట ఎంపీడీవో వెంకటయ్య, ఆర్ఐ మధు, పంచాయతీ కార్య దర్శి తదితరులు ఉన్నారు.

వ్యవసాయేతర భూములను గుర్తించాలి

గద్వాల అర్బన్, జనవరి 18 : వ్యవసా యేతర భూములను గుర్తించాలని కలెక్టర్ సంతోష్ అధికారులకు ఆదేశించారు. శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో రైతు భరోసా పథకం అమలుపై సంబంధిత అధికారులతో సమీక్షా సమా ఽశం నిర్వ హించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతు భరోసా పథకానికి సంబంధించిన ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకు నిర్వ హించే గ్రామ సభలు పక్కాగా జరిగే విధంగా ప్రణా ళికాబద్ధంగా చర్యలు తీసు కోవాలన్నారు. సాగు చేయని భూములను క్షేత్రస్థా యిలో గుర్తించి, వాటిని రైతు భరోసా పథకానికి అనర్హులుగా ప్రకటించాలని సూచించారు. చెరు వులు, పౌల్ట్రీ ఫారంలు ఉన్న భూములను గుర్తించి వాటిని తొల గించాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, ఆర్డీవో శ్రీనివాస రావు, డీఏవో సక్రియా నాయక్, ఏడీఏ సంగీత లక్ష్మి, తాసీల్దార్లు, ఏవోలు తదితరులు ఉన్నారు.

సంక్షేమ పథకాల సర్వే పారదర్శకంగా నిర్వహించాలి

- కలెక్టర్ ఆదర్శ్ సురభి

చింతకుంటలో సర్వేను పరిశీలిస్తున్న కలెక్టర్ ఆదర్శ్‌సురభి

వీపనగండ్ల, జనవరి 18 : జనవరి 21 నుంచి 24వ తేదీ వరకు నిర్వహించే సర్వేను పారదర్శకంగా నిర్వహించి సంక్షేమ పథకాల లబ్ధిదారుల తుది జాబితాను విడుదల చేసేందుకు ప్రణా ళిక రూపొందించు కోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. మండలకేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయాన్ని శనివారం కలెక్టర్ తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో ముందుగానే చాటింపు ద్వారా ప్రజలకు ముందస్తు సమాచారం అందజేసి గ్రామసభలను ఏర్పాటు చేసి అర్హులైన వారందరిన గుర్తించి సంక్షేమ పథకాల తుది జాబితాను విడుదల చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వంటి అంశాలపై చర్చించారు. అనంతరం మండలంలోని గోవర్ధన గిరిలో పర్యటించి స్థానిక స్థితిగతులను పరి శీలించారు. కార్యక్రమంలో తాసీల్దార్ వరలక్ష్మి, ఎంపీడీవో శ్రీనివాస్ రావు, ఏవో ధాకేశ్వర్ రావు పాల్గొన్నారు.

పాన్‌గల్ మండలంలో..

పాన్‌గల్,జనవరి18: సర్వే పకడ్బందీగా నిర్వ హించాలని కలెక్టర్ ఆదర్శ్‌సురభి ఆదేశించారు. శనివారం మండలంలోని చింతకుంట గ్రామంలో పర్యటించి క్షేత్రస్థాయిలో సర్వే జరుగుతున్న తీరును కలెక్టర్ పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం జనవరి 26వ తేదీ నుంచి అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేవి ధంగా అధికారులు సర్వే చేయాలని సూచించారు. సంక్షేమ పథకాల లబ్ధిదారుల తుది జాబితా వివరాలు వెల్లడించేందుకు, అభ్యంతరాలు స్వీకరించేందుకు జనవరి 21తేదీనుంచి 24 వరకు నిర్వహించే గ్రామసభలు ఏరోజు ఏయే గ్రామాల్లో నిర్వహిస్తున్నారో ముందుగానే అన్ని గ్రామాల్లో చాటింపు వేయించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మండల తాసిల్దార్ కార్యాలయంలో అధికారులతో సమీక్షా నిర్వహిస్తూ క్షేత్రస్థాయిలో సిబ్బంది సర్వే చేసేందుకు ఎలాంటి డాక్యు మెంట్లు, ఆధారాలు ఇచ్చి పంపించారు. ఇప్పటివరకు పూర్తి చేసిన లక్ష్యాలను సమీక్షించారు. రైతు భరోసా పథకంలో వ్యవసాయేతర భూములిని ఏవి ధంగా గుర్తిస్తున్నారు, ఇప్పటివరకు ఎన్ని ఎకరాలను గుర్తించారు అనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. సర్వే మరింత వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో తాసీల్దార్ సత్యనారాయ ణరెడ్డి, ఎంపీడీవో గోపాల్ రావు, మండల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

టిప్పర్, బైక్ ఢీకొని వ్యక్తి మృతి

- రోడ్డుపై మృతదేహంతో బంధువులు ఆందోళన

దావిద్(ఫైల్)

అయిజ రూరల్, జనవరి 18 : టిప్పర్, బైక్ ఢీకొని వ్యక్తి మృతి చెంది ఇద్దరికి తీవ్రగాయాలైన ఘటన మండలంలోని వెంక టాపురం శివారులో శనివారం చోటు చేసుకున్నది. సీఐ టాటా బాబు, ఎస్సై విజయ భాస్కర్ కథనం ప్రకారం.. యాపదిన్నె గ్రామానికి చెందిన దావిద్, తిమ్మప్ప, ఎజికేల్ ముగ్గురు కలిసి బైక్‌పై వడ్డేపల్లి మండలం పైపాడులో వారి బంధువు అంత్యక్రియల్లో పాల్గొని తిరిగి స్వగ్రామానికి వస్తున్న క్రమంలో తన గలగుట్ట నుంచి భారత్‌మాల రోడ్డుకు మట్టిని తరలిస్తున్న టిప్పర్ ఎదు రుగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో దావిద్ (40) అక్కడికక్కడే మృతి చెందగా మిగిలిన ఇద్దరికి తీవ్రగాయాలు కావడంతో చికిత్స నిమిత్తం కర్నూల్‌కు తరలించినట్లు తెలిపారు. అనంతరం మృతుడి బంధువులు మృతదేహంతో రోడ్డుపై బైఠా యించి ఆందో ళన చేపట్టారు. దీంతో పోలీసులు వారికి సర్దిచెప్పడంతో ఆందో ళన విరమించుకున్నారు. మృతుడికి భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదు కోవాలని గ్రామస్తులు కోరారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసున మోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సైతెలిపారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

ఆత్మకూరు, జనవరి 18 : ఆత్మ కూరు సర్కారు దవాఖాన ఎదుట గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందాడు. మూడు రోజులుగా మృతుడు ఈ పరిసర ప్రాంతాల్లోనే తిరుగుతూ ఉన్నాడని స్థానికులు చెబుతున్నారు. శనివారం దవా ఖాన ఎదుట ఉన్న షెట్టర్ల ముందు పడుకొని ఉండగా మధ్యాహ్నం పూట మృతిచెందినట్లు తెలుస్తుంది. మృతుడి ఆచూకీ తెలియనందున పోలీసులు మృత డోన్ని సర్కార్ దవాఖానాలోని మార్చురీ లో భద్రపర్చారు. ఆచూకీ తెలిసిన వారు పోలీస్ స్టే షన్‌లో కానీ 8712670631, 871267630 నెంబర్లకు సంప్రదించాలని ఎస్సై నరేందర్ కోరారు. మృతుడి వయస్సు 40నుంచి 45 మధ్య ఉండవచ్చునని తెలిపా రు.

వృద్ధురాలిపై హత్యా యత్నం

ఖిల్లా ఘణపురం, జనవరి 18: వృద్ధురాలిపై హత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు చేసిన ఘటన శనివారం చోటుచేసుకున్నది. పోలీసులు కథనం ప్రకారం మండలంలోని పర్వతాపూర్ గ్రామానికి చెందిన ఓ వృద్ధురాలు(వయస్సు 70) డిసెంబర్ 31న రాత్రి 10గంటల సమయంలో తన భర్తతో కలిసి భోజనం చేసి నిద్రకు ఉపక్రమించింది. అయితే జనవరి 1, 2025న తెల్లవారు జామున 3గంటల సమయంలో తన భర్త బర్లకు పాలు పితికేందుకు తనను లేపకుండా తలు పులు గడియపెట్టకుండా బయటికి వెళ్లాడని తెలిపింది. అదే సమయంలో గ్రామానికి చెందిన మద్యం మత్తులో ఉన్న కొమ్ము మహేశ్ ఇంట్లోకి వచ్చి తనను లేపి చీర పట్టుకొని లాగి హత్యాయ త్నానికి పాల్ప డ్డాడు. వెంటనే కర్ర తీసు కొని బెదిరించి బయటకు పంపించి తలుపులు గడియ పెట్టు కొని మట్టుపక్కల వారిని పిలిచానని ఫిర్యాదు ఇచ్చినట్లు చెప్పారు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసు కొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలలో మోటరు గాయబ్

ఎర్రవల్లి చౌరస్తా, జనవరి 18 : ప్రభుత్వ పాఠశాలలో మోటరు గాయబ్ అయిన ఘటన శనివారం దువాస్‌పల్లి గ్రామంలో చోటుచేసుకున్నది. ఉపా ధ్యాయుడు విజ య్‌కుమార్ కథనం మేరకు.. దువాస్‌పల్లి ప్రభుత్వ పాఠశాలకు సంక్రాంతి సందర్భంగా 11నుంచి17 వరకు సెలవులు ఇచ్చారన్నారు. ఈ క్రమంలో గుర్తు తెలియని దొంగలు పాఠశాలలో మోటరును దొంగలించారు. ఘటనపై కోదం డాపూర్ పీఎ స్‌లో ఫిర్యాదు చేసినట్లు విజ య్‌కుమార్ తెలిపారు.

అర్హులకే లబ్ధి చేకూరాలి

- అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

పెద్దమందడి, జనవరి 18 : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న సంక్షేమ పథకాల సర్వేను పారదర్శకంగా నిర్వ హించాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. శనివారం మండలంలోని ఆయా గ్రామాల్లో అధికారులు చేపడుతున్న సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను అర్హులైన పేదలకు అందేలా అధికారులు సర్వేను పకడ్బం దీగా నిర్వహించి లబ్ధి చేకూరేలా చూడాలన్నారు. సర్వేలో తప్పులు లేకుండా జాగ్రత్తలు తీసు కోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా పంచాయ తీఅధికారి, ఎంపీడీవో సద్గుణ, ఎంపీవో, ఏఈవో, పంచాయతీ కార్యదర్శి , అధికారులు ఉన్నారు.

సర్వేను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

వ్యవసాయేతర భూముల గుర్తింపు చేపట్టిన అధికారులు

ఇటిక్యాల మండల కేంద్రంలో వ్యవసాయేతర భూములను గుర్తిస్తున్న తాసీల్దార్

ఇటిక్యాల, జనవరి 18 : మండలంలోని వ్యవసా యేతర భూములను గుర్తించే ప్రక్రియను అధికారులు చేపట్టారు. తాసీల్దార్ నరేందర్, డీటీ నందిని, సీనియర్ అసిస్టెంట్ మనో హర్, ఆర్ఐ భీంసేన్‌రా వు ఏవో రవికుమార్, ఏఈవోలతో కలిసి నాలుగు జట్లుగా ఏర్పడి మండలంలోని అన్ని గ్రామాల్లో వ్యవసాయేతర భూములను గుర్తించే ప్రక్రియను చేపట్టారు. శనివారం మండలకేంద్రంలో తాసీల్దార్ వ్యవసాయేతర భూములను గుర్తించారు. మండలంలో మొత్తం 29,178 ఎకరాల వ్యవసాయ భూమి ఉందని ఇప్పటివరకు దాదా పూ 200 ఎకరాల వ్యవసా యేతర భూమిని గుర్తించారన్నారు. రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా, కార్యక్రమాల అమలుకై 21నుంచి గ్రామసభలు నిర్వహించనున్నట్లు తాసీల్దార్ తెలిపారు.

భూముల పరిశీలన

ఎర్రపల్లి చౌరస్తా, జనవరి 18 : వ్యవసాయానికి యోగ్యంకాని భూములను పరిశీలించినట్లు తాసీల్దార్ నరేశ్ తెలిపారు. శనివారం ఆయన మండలంలోని వ్యవసాయేతర భూములను గుర్తించి ఏరివేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏడీఏ సక్రియానాయక్, ఆర్ఐ షంషేర్ తదితరులు పాల్గొన్నారు.

పిల్లలు బడిలోనే ఉండాలి

ఉండవెల్లిలో పిల్లలను బడిలో చేర్పిస్తున్న ఎంఈవో సిబ్బంది

అలంపూర్ చౌరస్తా, జనవరి 18 : గ్రామీణ ప్రాంతాల్లో ఉండే పిల్లలు పనిలో కాకుండా బడిలో చదవాలని ఎంఈవో రామకృష్ణ అన్నారు. శనివారం ఉండవెల్లి మండలంలోని జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ టీం మెంబర్స్ ఆధ్వర్యంలో బడి మధ్యలో మానే సిన పిల్లలను గుర్తించే కార్య క్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ.. గ్రామంలో బడికి రాని 10వ తరగతి విద్యార్థులను గుర్తించి వారిని బడిలో చేర్పించామన్నారు. కార్యక్రమంలో చైల్డ్ ప్రొటెక్షన్ టీమ్ మెంబర్స్ ప్రకాశ్, ఎస్సై విజయ్, సీఆర్పీలు శ్రీదేవి, రవికుమార్, శిరీధర్, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

బడిబయటి పిల్లలను బడిలో చేర్పించాలి

పాన్‌గల్,జనవరి18;బడిబయటి పిల్లల్ని బడిలో చేర్పించాలని మండల విద్యాధికారి శ్రీనివాసులు అన్నారు. శనివారం మండలకేంద్రంలో బడిబయటి పిల్లల ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కఠిన చర్యలు తీసు కోవడం జరుగుతుందని తెలిపారు. చదువు ప్రాముఖ్యత, చదువుకుంటే కలిగే ప్రయోజనాలు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యా యులు వెంకటేష్, సీఆ ర్పీలు గోవిందు, రమాదేవి, భార్గవి పాల్గొన్నారు.

ప్రశాంతంగా నవోదయ ప్రవేశ పరీక్ష

వనపర్తి టౌన్, జనవరి 18 : వనపర్తి జిల్లావ్యాప్తంగా నిర్వహించిన నవోదయ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా కొనసాగిందని డీఈవో అబ్దుల్ ఘనీ తెలిపారు. జిల్లావ్యాప్తంగా 5 కేంద్రాల్లో 1,045 మంది విద్యార్థులకు గానూ 966మంది విద్యార్థులు పరీక్షలు రాశారని చెప్పారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు పటిష్ట మైన బందోబస్తును ఏర్పాటు చేశారు. తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పరీక్షా కేంద్రాలకు తరలివచ్చారు. పకడ్బందీగా పరీక్షలు నిర్వ హించినట్లు డీఈవో చెప్పారు. కార్యక్రమంలో పరీక్షల విభాగాధిపతి గణేశ్‌కుమార్, జయరాములు, జనార్దన్ ఉన్నారు.

అలంపూర్‌లో పరీక్షలను పర్యవేక్షిస్తున్న అధికారులు

అలంపూర్ మండలంలో..

అలంపూర్,జనవరి 18: అలం పుల్ పట్టణం మాంటిస్సోరి పాఠశాలలో శనివారం నిర్వహించిన నవోదయ ప్రవేశ పరీక్షా కేంద్రాన్ని పరిశీలకులు హృదయరాజు సందర్శించారు. మొత్తం 263మందికి గానూ 206మంది హాజర య్యారని ఎంఈవో అశోక్ కుమార్ తెలిపారు.

సజావుగా పరీక్ష

ఆత్మ కూరు, జనవరి 18 : జవ హల్ నవోదయ విద్యాలయంలో 2025-26 విద్యాసంపత్సరానికి గానూ ఆరో తరగతి ప్రవేశానికి నిర్వహించే ప్రవేశపరీక్ష శనివారం సజా వుగా నిర్వహించినట్లు చీఫ్ అధికారి బీరం విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. పట్ట ణంలోని జాతర మైదానం జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పరీక్షా కేంద్రాకి మొత్తం 178 మంది విద్యార్థులను కేటా యించగా పరీక్షకు 150 మంది హాజరయ్యారు. ఉదయం 11 నుంచి 1:30గంట వరకు పరీక్ష కొనసాగగా ఎంఈవో కొండా ప్రభు బాలరాజు పర్యవేక్షణలో పరీక్ష ప్రశాంతం నిర్వ హించారు. ఎస్సై నరేందర్ నేతృత్వంలో పరీక్షా కేంద్రం వద్ద పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

వనపర్తిలో పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న డీఈవో

రాష్ట్రస్థాయి సివిల్ సర్వీసెస్ క్రీడలకు దరఖాస్తులు

వనపర్తి టౌన్, జనవరి 18 : ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్ కోసం రాష్ట్రస్థాయి పోటీలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా యువజన క్రీడల అధికారి సుదీర్‌కుమార్ శనివారం ప్రకటనలో తెలిపారు. ఈనెల 23, 24 తేదీల్లో హైదరాబా డ్‌లోని ఎల్బీ స్టేడియం, జింకనా మైదానం, సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో రాష్ట్రస్థాయి సివిల్ సర్వీసెస్ క్రీడా పోటీల్లో పాల్గొనే ఆసక్తి గల ప్రభుత్వ ఉద్యోగులు ఈనెల 21వతేదీ వరకు కలెక్టరే ట్‌లోని రూమ్ నెంబర్ 201లో పేర్లను నమోదు చేసు కోవాలని సూచించారు. ఉద్యోగి గుర్తింపు కార్డు, ఆధార్‌కార్డుతో తమ పేర్లను నమోదు చేసుకోవాలని, అథ్లెటిక్స్, క్రికెట్, చెస్, క్యారమ్స్, హాకీ, స్విమ్మింగ్, టేబుల్ టెన్నిస్ , వాలీబాల్, పవర్ లిఫ్టిం గ్, వెయిట్ లిఫ్టింగ్, ఖోఖో, యోగాతో పాటు మొత్తం 14 క్రీడల్లో పాల్గొనవచ్చని చెప్పారు.

ఉచిత కోచింగ్‌కు దరఖాస్తుల ఆహ్వానం

తెలంగాణ బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉచిత కోచింగ్‌కు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు గద్వాల జిల్లా బీసీ స్టడీ సర్కిల్ అధికారి రాములు శనివారం ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు పట్టణ ప్రాంతంలో రూ.2 ల క్ష లోపు, గ్రామీణ ప్రాంతాల్లో రూ.లక్ష లోపు తల్లిదండ్రుల వార్షిక ఆదాయం సర్టి ఫికెట్ కలిగి ఉండాలని, బీసీ వి